

# నగరంలో ఒయాసిసు

ఎస్. అరుణ

ఆ రోజు సూర్యుడికి కోపం వచ్చింది. "ధిక్కారమున్ సైతునా" అన్నట్టు మరీ మండి పడ్డాడు జరిగిన అవమానం తక్కువదా? సూర్యుడికింతగా కోపం తెప్పించిన జంగమ్మ, మాలచ్చిమి మాత్రం అదేమి పట్టించు కోకుండా పోతూనే వున్నారు

హైదరాబాదులో...మధ్యాహ్నం రెండు గంటలవుతుంది. మార్చి నెల చివరి రోజులు. కళ్లు చెదరి పోయి, ఒళ్ళు మాడిపోయే ఎండ ఆ నిప్పుల సెగకి భయపడి ఎయిర్ కండిషన్డ్ గదుల్లో, ఫ్యాన్లకిందా, విసన కర్రల గాలుల్లో తల దాచుకుంటున్నారు అవకాశం వున్నవాళ్ళు, గత్యంతరం లేక పనుల మీద బయలు దేరినా, మధ్య మధ్య కూల్ డ్రింక్ షాపుల్లో విశ్రాంతి తీసుకుంటూ...బాధలు పడి పోతున్నారు మధ్యతరగతి మనుషులు. ఇవన్నీ చూస్తున్న సూర్యుడు సగర్వంగా ఎండల నవ్వులు చిందించుకుంటూ ప్రయాణిస్తున్నాడు.

సరిగ్గా అటువంటి సమయంలోనే, పాయసంలో పలుగు రాళ్లలా జంగమ్మ, మాలచ్చిమి కంట బడ్డారు. 'నువ్వెంత? నీ ఎండెంత??' అన్నట్టు కాళ్లకు చెప్పులు లేకుండా, తల మీద గొడుగు లేకుండ కనీసం వంటినంతా కప్పే సరైన బట్టలు కూడ లేకుండా ఆ ఎండలో నడుస్తున్నారు వాళ్ళు.

"హన్నా!..." ముక్కు మీద వేలేసుకోకుండానే ఆశ్చర్యపడ్డాడు సూర్యుడు.

**మానవత్వం అప్పుడప్పుడూ వికృత రూపంలో కూడా వుంటుంది!**

తన ఎండనీ వేడిని లెక్కచేయనందుకు ముందు కోపంతెచ్చుకోని, తరువాత తన సాటి వాడు యమధర్మ రాజుని తల్చుకొని జాలి పడ్డాడు. రేపువీళ్ళు చచ్చి యమలోకం వెళ్ళితే, వీళ్ళపాపానికి శిక్షగా నిప్పుల మీద నడిపించి. నూనెలో వేయించినా చెక్కు చెదర కుండా బయటి— కొబ్బేసాలా వున్నారు, అనుకున్నాడు.

జంగమ్మకి మాలచ్చిమికి నిజంగా ఎండ తగలటం లేదా అని అడిగితే, నడుస్తున్న పెద్ద మనిషిని పట్టుకొని "అయ్యా! తమరు బ్రతికున్నారా? చచ్చి పోయారా?" అని అడిగి నట్లుంటుంది. వాళ్లూ ఎండకి వేగి పోతున్నారు. వడగాలికి ఆర్చుకు పోతున్నారు. కానీ వాళ్ల కడుపులోని మంట, కాళ్ల కింద మంటల్ని, తల మీద సెగల్నీ పట్టించు కోనియ్యటం లేదు. ఆ మంటలు పదెడన్నం కోసంకూడా కాదు. నీళ్లకోసం...గుక్కెడు మంచి నీళ్ల కోసం.

పన్నెండేళ్ల మాలచ్చిమి తల్లి జంగమ్మ చెయ్యి పట్టు కొని నడిపిస్తుంది మెల్లగా. జంగమ్మకి ముప్పై ఏళ్లుంటాయి' కాని మూడు ముప్పైలు నిండిన దానిలా వుంది. ఆమెకు రెండేళ్ల దిక్కులేని వైధవ్య వుంది, రెండు రోజుల ఆకలి బాధ వుంది, పొద్దుటి నుంచి తీరని దాహం వుంది, వారం రోజుల నుంచి పట్టి పీడిస్తున్న జ్వరం వుంది. ప్రస్తుతం దాహం తీర్చుకోవాలనే ఆశతో మెల్లగా కూతురిచెయ్యిపట్టుకొని యింటింటికి తిరుగుతుంది.

"అమ్మా, కొంచెం నీళ్ల పొయ్యండ్రమ్మా" దీనంగా అడుగు తుంది మాలచ్చిమి ఆ పిలుపికి ఏ తలుపులు తెరచుకో లేదు.

"మీకోసం నీళ్ళు నింపి పెట్టామ టే ? వేళా పాళా లేదు అడగటానికి" గయ్యి మంది ఒక "అమ్మ", ఇంకో యింటికి చేరుకున్నారు. "కుండ తీసుకోని బయలు దేరారూ అప్పుడే, పాడు పంత...వీధి కుళాయిలో పట్టుకో లేరు? ఛీ...ఛీ...అవతలకు పొండి". ఒక వేళ తలుపులు తీసివుంటే వినవచ్చే చీదరింపులూ, చిరాకులు ఇవి.

సాయంత్రం నాలుగయింది. తిరిగి అలసి పోయిన మాలచ్చిమి, జంగమ్మ వీధి నల్ల దగ్గర కొచ్చి నిలబడ్డారు. అప్పుడే వస్తుంది నల్ల జంగమ్మకి ప్రాణం లేచి వచ్చింది జంగమ్మకు పిసినారి దానం చేసినట్టు సన్నగా వస్తుంది నల్ల. చుటూ ఇరవై అడుగుల దూరం దాకా ఖాళీ లేకుండా రక రకాల బిందెలు పెట్టి వున్నాయి. వాటికి సంబంధించిన వాళ్ళు మాత్రం కబుర్లు చెప్పు కుంటూ నుంచున్నారు. మాలచ్చిమి దగ్గరగా వెళ్ల నీళ్ళు పట్టుకుంటున్న వాళ్లని బ్రతిమి లాడుతుంది, " మా అమ్మకి పెయ్యి మంచిగ లేదమ్మా: అప్పటి నుంచి ఎక్కడ తిరిగినా ఎవ్వరూ పొయ్య లేదు నీళ్ళు జరన్ని పటుకుంట నమ్మా".

అక్కడున్న ఎవరూ ఆ గోడు పట్టించు కోవటం లేదు. కొంచెం దూరంలో కబుర్లు చెప్పు కుంటున్న వాళ్లలో ఒకమె "పాపం కొంచెం పట్టు కోనియ్య రాదుండ్రి" అన గానే నీళ్లు పట్టుకుంటున్న ఇల్లాలు మూతి మూడు వంకర్లు తిప్పుతూ "ఆ... ఈ అడుక్కుతినే వాళ్లందరిని పట్టు కోనిస్తే మనం అడుక్కు తినాల్సిందే. అంత జాలి గల దానివైతే నీ వంతు వచ్చినప్పుడు నీబదులు పట్టు కోనియ్యి అనే సరికి మళ్లీ ఎవ్వరూ నోరెత్త లేదు.

అక్కడా నిరాశే ఎదురయ్యే సరికి వుసూరు మంటూ అక్కడి నుండి బయలు దేరారు. జంగమ్మకి నాలుక పిడచ కట్టుక పోతుంది. అప్పటి వరకు ఆశతో నడిచిన కాళ్ళు "ఇక మావల్ల కాదంటూ" అగి పోయాయి. ఎలాగో పక్కనే వున్న చెట్టు దాకా శరీరాన్ని చేర్చింది.

"దేవుడా! ఎన్ని కష్టాలు మాకు. ఏం పాపం చేసుకున్నాము. వున్న రోజుల్లో 'అమ్మా' అని అడిగినోళ్లకింత పెట్టానే కాని ఎవరికీ అన్యాయం చెయ్య లేదు. మరి నన్నెందుకింత దిక్కు లేని దాన్ని చేసావు కడుపుకింత తిండి ఎలాగు లేదు, చివరకు గుక్కెడు నీళ్లకు కూడ కరవై పోయింది. ఇంతకాలం నిన్ను నమ్మి కొల్చినందుకు ఇదేనా నువ్వు చూపే దయ? ఎట్లా... ఎట్లా... ఈ దాహం తీరేదెట్లా! భగ్గున మండుతున్న ఈ మంటలు చల్లారేదెట్లా!! మంటలు... మంటలు. కళ్ళల్లో మంటలు... కాళ్లలో మంటలు కడుపులో మంటలు ... ఒళ్లంతా మంటలు ఇవి చల్లారే మంటలు కావు మండి మండి ఎండనీసూర్యుడిని కూడ మసి చేసేమంటలు"

కళ్ళు తెరచిన జంగమ్మకి ఎదురుగా బిక్క మొగం వేసుకొని తననే చూస్తున్న కూతురు కనిపించింది. కడుపు తరుక్కు పోయింది. రక్తపు మడుగులో వున భర్త చివరి మాటలు గుర్తుకు వచ్చాయి, నిజాయితీకి, మంచితనానికి పోయి, వూరి "పెద్ద మనుషుల" కోపాగ్నికి ఆహుతైన భర్త చివరి మాటలు మళ్ళీ మళ్ళీ వినిపిస్తున్నాయి. 'ఈ రాచ్చసుల మధ్య ఎట్టా బతుకుతావో, మా లచ్చమిని ఎలా పెంచుతావో!...' అని ఆక్రోసిస్తూనే కన్ను మూసాడు తరువాతనే కుక్కలు చింపిన విస్తరిలా అయ్యింది. తన బతుకు.

భర్త పోయిన రెండు నెలలకే, తనకి లొంగలేదనే కోపంతో "వుంచుకోమని నా వెంట తగిలింది" అంటూ నాయుడు వూరంతా చాటిటాటి చెప్పినప్పుడు. అందరూ తనని వెలివేసినట్టు చూస్తుంటే, ఆవూరువిడిచి, తరువాత ఎన్ని కష్టాలు... ఎన్ని అవమానాలు... ఎన్ని కన్నీళ్ళ దినాలు.... ఎన్ని తిండి దొరకని దినాలు ఎన్ని మోసాలు... కన్నీళ్ళు కారి కారి కళ్ళు ఎండి పోయి, ఒక్కొక్క సంఘటనతో మనసుపై ఇనప తెరలు పేరుకు పోయి, అనుభూతులకు దూరమైవున్న ఈ ఒక్క బంధాన్ని తెంచుకోలేక చివరికి కూలిచేసుకుంటూ, రెండు రోజుల నుంచి అదీ చెయ్యలేక జ్వరంతో... ఆకలితో...దాహంతో...

"అమ్మా!" ఆలోచనల నుండి తేరుకొని కూతురి వైపు చూసింది" "అమ్మా! ఇక్కడ బంగ్లాలో అడిగి తెస్తేనే నీళ్ళు" ఆశగా చుట్టూవున్న పెద్ద పెద్ద మేడలవైపు చూస్తూ అంది మా లచ్చిమి. ఏదో చెప్పబోయి మాట్లాడలేక మెల్లగా తలూపింది జంగమ్మ.

o o o

అందమైన రంగులతో, ముచ్చటగా, ఠీవీగా వున్న ఆ మేడ ముందు నిలబడి చూస్తోంది మా లచ్చిమి. నగల బరువుతో, పట్టుచీర మెరుపులతో బయటికి వచ్చినామెను కొన్ని క్షణాలు నోరు తెరుచుకొని చూస్తూ వుండిపోయిన మా లచ్చిమి, దాహం కడుపు లెట్టేసరికి కర్తవ్యం గుర్తొచ్చి "అమ్మా, జరన్ని నీళ్ళు పట్టుకుంటనమ్మా" అంది.

లోపలినుంచి వడిచి వచ్చినందుకు అలిసి పోతూ "పో... పో... అవతలి పో... అని కసురుకొని వయ్యారంగా కారులో కూర్చొని వెనక్కి జారగిల బడింది. దుమ్ము రేపుకుంటూ కారు వెళ్ళిపోయింది.

కాళ్ళీడ్చుకుంటూ ఇంకో ఇంటికి నడిచింది. ఒక చిన్నపాప అప్పుడే వచ్చిన వాళ్ళ నాయనను వరండాలోనే నించోబెట్టి స్కూలు సంగతులన్నీ చెప్పేస్తోంది. మా లచ్చిమికి తన చిన్న తనం గుర్తొంచ్చింది. నాయన వున్నప్పుడు రోజూ బడికి వెళ్ళేది తను. సాయంత్రం నాయన యింటి కొచ్చే వేళకు గడపలో ఎదురుచూస్తూ, నాయన కనబడేసరిగి ఎదురు పరిగెత్తేది తన నెత్తుకున్న నాయనతో ఆ రోజు బళ్ళో జరిగిన సంగతులన్నీ చెప్పేది.

ఇంకోగేటు ముందుకొచ్చి అడిగింది భార్యా భర్తలిద్దరూ చెట్ల దగ్గర కుర్చీలో కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. తోటమాలి చెట్లకి నీళ్ళు పెడుతున్నాడు. "మధ్యలో ఇదెక్కడి గొడవ" అన్నట్లు చూసి వెళ్ళిపొమ్మన్నారు. వెనక్కి తిరిగింది మాలచ్చిమి. నాయన వున్నప్పుడు అమ్మ ఎప్పుడు నవ్వుతూ వుండేది. ఆ రోజు తను బళ్ళో వుంటే ఎవరో వచ్చి యింటికి తీసుకెళ్ళారు. నాయన చచ్చిపోయాడు అన్నారు. అమ్మ ఏడుస్తోంది. చచ్చిపోయాడంటే ఎక్కడికో పోయాడు. మళ్లీ వస్తాడనుకొంది తను. నాయన మళ్ళీ రానేలేదు.

మా లచ్చిమి ప్రతిగేటు దగ్గరికెళ్ళి అడుగుతోంది. మా లచ్చిమికి దిగులుగా, బాధగా వుంది. ఏడుపొస్తోంది. కోపం వస్తోంది. ఒక్కరూ తనని నీళ్ళు పట్టుకోనియ్యరేం? చెట్లకి అన్నన్ని నీళ్ళు పోస్తున్నారు. తనకి గుక్కెడు నీళ్ళు తాగడానికి పోయిరేం?

తను అడిగితే తిడతారు. విసుక్కుంటారు. అబ్బ, తనకే ఇంత దాహం వేస్తుంటే అమ్మకి ఇంకెంత దాహం వేస్తుందో? పొద్దుటి నుంచి నీళ్ళూ నీళ్ళూ అంటోంది. అమ్మ ఎంత మంచిది. రోజూ అమ్మే కూలి పని చేస్తుంది. తనని అసలు చేయనియ్యదు. తను తొందరగా పెద్దదై పోవాలని రోజూ దేవుడికి దండం పెడుతుంది. అప్పుడు అమ్మని అసలు పని చెయ్యనియ్యదు తను.

సాయంత్రం ఐదు గంటలయినా సూర్యుడు కోపంతో చిట పట లాడుతూనే వున్నాడు. కారుతున్న చెమటని మురికి పట్టిన లంగాతో తుడుకుంటూ తిరుగుతూంది మా లచ్చిమి. ఒకవైపు తల్లి అక్కడ ఎలావుందోనని ఆందోళన, తొందరగా తల్లి దాహం తీర్చాలనే తపన, తుపానులో జడివానలా తొందర చేస్తున్న తనలోని దాహం, వీటన్నిటికి తగ్గట్టు ఎండ, వేడిగాలి... ఆ చిన్నారి మనసు తట్టుకోలేక పోయింది. అప్పటి దాకా గొంతులో గడ్డ కట్టుకున్నట్లున్న దుఃఖం ఒక్కసారిగా పెల్లుబికింది. వెక్కి వెక్కి ఏడ్చింది. మా లచ్చిమి. ఆ కన్నీళ్ళకి జాలిపడే వాళ్లు లేరు. ఆ దుఃఖాన్ని వూరడించే వాళ్ళులేరు, తనని తానే వూరడించుకోని మళ్ళీ బయలు దేరింది.

ఒక గేటుముందు తనంత వయసే వున్న పాప నిలబడి వుంటే వెళ్ళి అడిగింది. "వుండు ఇస్తా" అంటూ ఆ పాప అక్కడే తోటలో వున్న నల్ల దగ్గిరి కెళ్ళి ఒక చిన్న డబ్బాతో రెండు సార్లు తెచ్చిపోసింది. మూడోసారి తెస్తుంటే అప్పుడేబయటి కొచ్చిన

పోలీసు వాళ్లు వెళ్ళిపోయారు.

ఇంట్లో పడుకొన్న ముసలిదాన్ని ఒక్క తన్ను తన్ని "నీ కొడుకు ఎక్కడ దాక్కున్నాడో చెప్పావు కాదే" అంటూ వెళ్ళిపోయాడు పోలీసు ఆఫీసరు.

ఐదుగురు పోలీసువాళ్ళు, ఒక ఇనస్పెక్టర్ రాత్రి పన్నెండు గంటలకు ఇంట్లోకొచ్చారు. ద్వారానికి గొళ్లెం పెట్టింది లేదు. ఇంట్లో వున్న జానకమ్మకు బాగా జ్వరంగా వుంది. లేచి ద్వారానికి గొళ్ళెం పెట్టే స్థితిలో లేదు. జానకమ్మ వృద్ధురాలేమీ కాదు కాని నలభై దాటింది. ఆమెకు కొన్ని సంవత్సరాల నుండి టి. బి. ఈ మధ్య బాగా జ్వరంగా వుంది.

పోలీసువాళ్ళు దర్వాజా తీసుకొని లోపలికొచ్చారు. జానకమ్మ పోలీసు వాళ్ళని చూసి భయపడింది. ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. లేవటానికి కూడా ఆమెకు శక్తి లేదు. అలాగే పడుకుంది. ఆఫీసరు రాగానే అడిగాడు "సత్యం నీ కొడుకేనా?"

"అః" అంది.

"నీ కొడుకు ఎక్కడెళ్ళాడే ?"

భయంతో ఏమీ మాట్లాడలేదు.

"ఏమే మాట్లాడవు. నీ కొడుకు ఎక్కడున్నాడు?"

"నాకు తెలియదు. నాలుగురోజుల నుంచి ఇంటికి రాలేదు. ఎటు పోయాడో ఏమో! ఎందుకయ్యా?"

నాలుగు రోజుల నుంచి రాలేదా?"

"రాలేదు"

"నిజంగా"

"నిజం" అంది మెల్లగా జానకమ్మ.

"నాకు జ్వరం. వాడేమో లేడు. నేను చచ్చిపోయేలా వున్నాను" గొణుక్కుంది జానకమ్మ.

పోలీసు వాళ్ళు ఇల్లంతా తిరిగారు. కాగితాలు పుస్తకాలు వెదికారు. ఏవేవో తీసుకున్నారు. ఒక గంట తర్వాత జానకమ్మను బూటు కాళ్ళతో తన్నుకుంటూ బయటకు వెళ్ళిపోయారు.

జానకమ్మకు దెబ్బలు బాగానే తగిలాయి. ఆమెకేమీ అర్థం కావటం లేదు. పోలీసులెందుకొచ్చారో— తన కొడుకు ఏమి తప్పు చేశాడో— ఎక్కడికి పారిపోయాడో— ఎందుకు పారిపోయాడో— తనకేమీ అర్థం కావటం లేదు.

తనకు చాలా రోజుల నుంచి క్షయ. తన ఆరోగ్యం అంతంత మాత్రం. ఈ పండు ఎప్పుడు రాలిపోతుందో ఏమో తనకు తెలియదు. బహుశా తనకు చావు దగ్గరికొచ్చిందేమో?—

జానకమ్మకు కొడుకు కళ్ళ ముందు కదలసాగాడు.

చిన్నప్పుడే తన భర్త చనిపోతే, ఒక్కడే కొడుకు— గారాబంగా పెంచింది. బి. ఎ. చదివిన కొడుక్కి ఉద్యోగం దొరక్కపోతే— ఆఖరికి 'కండక్టర్'పోస్టు దొరికింది. పెళ్ళి చేసుకోరా అంటే చేసుకోడు. ఇంట్లో వాడూ, తాను, అంతే.

ఎక్కడికి వెళ్ళిపోయాడో తనకు అర్థం కావటం లేదు. ఈ మధ్య జరిగిన సంఘటనలు తనకు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి.

ఇరవై రోజుల క్రితం ఒక అమ్మాయిని తీసుకొచ్చాడు. "ఎవరురా?" అంటే "గుత్తు" అన్నాడు. తనకేమీ అర్థం కాలేదు. ప్రేమించుకున్నారేమో?— అను